కదంతొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసన
- రాయచోటి, రాజంపేటలో భారీ ర్యాలీలు
- ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయాల ఎదుట ఆందోళన



రాయచోటి: ర్యాలీలో పాల్గొన్న గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి



రాజంపేట: ర్యాలీలో పాల్గొన్న ఎంపీ రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి

రాయచోటి: కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపుతో భారం మోపుతోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని ట్రాన్స్‌కో ఎస్‌ఈ కార్యాలయం ఎదుట గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా విద్యుత్ చార్జీలను నిరసిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం రూ.16 వేల కోట్లకుపైగా విద్యుత్ చార్జీల భారాన్ని మోపిందన్నారు. ప్రతి యూనిట్‌కు రూ. 61 పైసలు చొప్పున అదనపు భారం మోపుతోందని మండిపడ్డారు. ఎన్నికల హామీలను చంద్రబాబు విస్మరిస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు.

చంద్రబాబుకు సూటి ప్రశ్న

విద్యుత్ చార్జీలను పెంచి సంపద సృష్టిస్తున్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని పదేపదే చెప్పిన కూటమి నాయకులు అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే సర్దుబాటు చార్జీల పేరుతో రూ.16 వేల కోట్ల భారం మోపారని మండిపడ్డారు. పెంచిన చార్జీలను తగ్గించకపోతే ప్రజా గ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి

విద్యుత్ చార్జీల పోరుబాట ర్యాలీకి పెద్దఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులకు మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వినతిపత్రం అందజేత

విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ ఏపీఎస్‌పీడీసీఎల్ ఈఈ యుగంధర్‌కు శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ రెడ్డి, ఫయాజ్ భాషా వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ నుంచి ఏపీఎస్‌పీడీసీఎల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆకేపాటి, మేడా ఆధ్వర్యంలో..

రాజంపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా విద్యుత్ చార్జీలను పెంచుతున్నారని వైఎస్సార్‌సీపీ దండెత్తింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజంపేటలో భారీగా నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీ స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద నుంచి ఏపీఎస్‌పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయం వరకు కొనసాగింది. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంచి ప్రజానీకాన్ని మోసం చేస్తూ రూ.15,500కోట్ల భారంను మోపారన్నారు.

వినతిపత్రం అందజేసిన ఆకేపాటి, మేడా

కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెనువెంటనే ఉపసంహరించుకోవాలంటూ రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ట్రాన్స్‌కో ఈఈకి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఆకేపాట సోదరుడు అనిల్‌రెడ్డి, మున్సిపాలిటి చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి, వడ్డెరసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వడ్డె రమణ, బీసీ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షుడు కృష్ణారావు, వక్ఫ్‌బోర్డు మాజీడైరెక్టరు జావిద్‌అలీ, కౌన్సిలర్లు సనిశెట్టి నవీన్, కూండ్ల రమణారెడ్డి, డొంకాసురేష్, రఘురామిరెడ్డి, కటారు శేఖర్‌రెడ్డి, తంబాసుబ్రమణ్యం, రమేష్‌నాయుడు, జెడ్పీటీసీ దాసరి ప్రశాంతిపెంచలయ్య, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండుగోపి, శ్రీశైలంబోర్డు మాజీ డైరక్టర్ బీ.రామ్మోహన్‌నాయుడు, డీ.భాస్కర్‌రాజు, పాపినేని విశ్వనాథరెడ్డి, మహిళా నేతలు రక్కాసీ శ్రీవాణి, సురేఖలు పాల్గొన్నారు.

తరలివచ్చిన నేతలు, ప్రజలు

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో కరెంటు చార్జీలకు నిరసన నిర్వహించిన కార్యక్రమంలో సిద్దవటం నుంచి జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి ఏకుల రాజేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనువాసులరెడ్డి, ఒంటిమిట్ట నుంచి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్‌నేత ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, నందలూరు నుంచి మాజీ కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి, సౌమ్యనాథాలయ మాజీచైర్మన్ సౌమిత్రి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, జెసీఎస్ అసెంబ్లీ కన్వీనరు నడివీధి సుధాకర్, నందలూరు ఉపసర్పంచి ఇబ్బు, మండల మహిళనేత పల్లె మాధవి, ఎంపీటీసీ పాత్తపి చంద్ర, రైతువిభాగం నేత గీతాలనరసింహారెడ్డి, వీరబల్లి నుంచి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, వీరనాగిరెడ్డి, సర్పంచి నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, రామ్ రెడ్డి, నారయణరెడ్డి, మునిరాజా, అన్సర్‌బాషా, అన్సర్‌అలీ, సుండుపల్లె నుంచి మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి, ఆరంరెడ్డి, రెహమాన్‌ఖాన్, సర్పంచ్ రామజయచంద్ర, మాజీ జెడ్పీటీసీ హకీంబాషా, సింగల్‌విండో ప్రెసిడెంట్ మధుసూదనరెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రనాయక్ పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో..

లక్కిరెడ్డిపల్లి: పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా రాయచోటి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

పోటెత్తిన పోరుబాట

రైల్వేకోడూరు అర్బన్: కూటమి ప్రభుత్వం వస్తే విద్యుత్ చార్జీలు పెంచకుండా, తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో ప్రజలపై భారం మోపుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మండిపడ్డారు. పట్టణంలోని రాజ్ రెసిడెన్సీ నుంచి ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో కలిసి విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ర్యాలీగా వెళ్లి డీఈ భాస్కర్‌రావుకు వినతి పత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలపై సర్ చార్జీలు, యూజర్ చార్జీల పేరుతో రూ.15,835 కోట్లు విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడేది లేదని కొరముట్ల స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాడడంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని తెలిపారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, చెవు శ్రీనివాసులురెడ్డి, గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, సీహెచ్ రమేష్, మండల నాగేంద్ర, జెడ్పీటీసీ రత్నమ్మ, జైపాల్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, రామనాథం, నందాబాలా, జనార్దన్‌రాజు, సుబ్బరామరాజు, బండారు మల్లికార్జున, శంకరయ్య, ఆర్వీ రమణ, మారెళ్ల రాజేశ్వరి, లింగం లక్ష్మీకర్, కొరెడ్డి సిద్దయ్య, కరాముల్లా, ఫరూక్, బుడుగు శివయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబల్లి: రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ చార్జీల తగ్గింపు వ్యతిరేక పోరాటంలో వీరబల్లి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, శ్రీరాముల రెడ్డి, నారాయణ రెడ్డి, అన్సర్ బాషా, పి. పెద్దవీడు సర్పంచ్ నాగిరెడ్డి, పెద్దివీడు సొసైటీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు అర్బన్: డీఈకి వినతి పత్రం అందజేస్తున్న కొరముట్ల, నాయకులు



లక్కిరెడ్డిపల్లి: సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో..



వీరబల్లి: పోరుబాటలో పాల్గొన్న ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

న్యాయం చేయండి సారూ..!



గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బాధితులు

గాలివీడు : తమ నివాసాలు ఆర్అండ్‌బీ స్థలంలో ఉన్నాయంటూ కూల్చేసిన అధికారులు అదే చోట ఉన్న బడాబాబుల భవంతులు ఎందుకు తొలగించరంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ గోడు అధికారులకు పట్టడం లేదంటూ ఆవేదనతో శుక్రవారం గాలివీడు గేటు నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటూ చిరు వ్యాపారాలు చేసుకుంటున్న తమ నివాసాలను కూల్చివేసిన అధికారులు తమకు ప్రత్యామ్నాయం మాత్రం చూపలేదన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ చూపి బాధితులకు ప్రత్యామ్నాయం చూపాలన్నారు. లేనిపక్షంలో అందరికీ సమన్యాయం చేకూరేలా ఆర్థిక,రాజకీయ పలుకుబడులతో ఆర్అండ్‌బీ స్థలంలో దర్జాగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయం



నియామక పత్రాన్ని అందజేస్తున్న పార్థసారథి, పెంచలయ్య తదితరులు

రైల్వేకోడూరు అర్బన్: నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని సిడాప్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పెంచలయ్య తెలిపారు. పట్టణంలోని గిరిజమ్మ వీధిలో ఉన్న గ్లోబల్ ట్రస్టు చైర్మన్ పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో ఆయన పాల్గొన్నారు. పలువురిని ఇంటర్వ్యూ చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో నైపుణ్యం సాధించాలని, ఆకాంక్షించారు. నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైభవంగా పడిపూజ



ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

రాజంపేట రూరల్: మండలపూజ ముగింపు సందర్భంగా పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం రాత్రి అంగ రంగ వైభవంగా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల పెంట పాలప్రకాష్, రాఘవరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో చేపట్టిన ప్రత్యేక పూజలతో పాటు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామిని గంధంతో సుందరంగా అలంకరించారు. ఈ పడిపూజలో దీక్షా పరులు, భక్తులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

చిట్వేలి: మానవతా స్వచ్ఛంద సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నక్కలపల్లికి చెందిన పెరుగు శేషయ్య నాయుడు రెండో వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు పేదలకు, పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల మానవత సంస్థ ఆధ్వర్యంలో సంతాపాన్ని తెలియజేశారు. సంస్థ బాధ్యులు మునిరావు, సాయిరాం, కోశాధికారి రంగారెడ్డి, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి, దాతలు పెరుగు వెంకటేష్ పాల్గొన్నారు.

రాజయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం



రాజయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్: పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన కానిస్టేబుల్ సింగమాల రాజయ్య విజయవాడ తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని ఓదార్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజయ్య తనతో సన్నిహితంగా ఉండేవాడని తెలిపారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో వేణుగోపాలస్వామి

పెనగలూరు: మండల కేంద్రమైన పెనగలూరు గ్రామంలో పురాతన కాలంనాటి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి నిత్యం ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో వేకువజాము నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం పూర్తయ్యేవరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ జిలకర సుబ్బయ్య తెలిపారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ



స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

రైల్వేకోడూరు అర్బన్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకంతో తమ ప్రాణాలు కాపాడుకోవచ్చని సీఐ హేమసుందర్‌రావు తెలిపారు. శుక్రవారం పట్టణంలో పోలీస్ సిబ్బందితో కలిసి స్కూటర్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు తమప్రాణ రక్షణకు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

తహసీల్దారు కార్యాలయం తనిఖీ

సిద్దవటం: మండల కేంద్రమైన సిద్దవటం లోని తహసీల్దారు కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం కడప ఆర్డీఓ జాన్‌ఇర్విన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీ పరిష్కరించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని అర్జీలు పరిష్కారం చేశారంటూ ఆరా తీశారు. గ్రామ సచివాలయాల్లో వీఆర్‌ఓలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కమిషనర్‌పై ధ్వజమెత్తిన కౌన్సిలర్లు



సమావేశంలో ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

రాజంపేట: మున్సిపాలిటీ కమిషనర్‌బిల్లా నాగేశ్వర రావు పనితీరుపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. శుక్రవారం మున్సిపాలిటి చైర్మన్ పోలా శ్రీనువాసుల రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి హాజరైయ్యారు. ప్రధానంగా సమావేశంలో పారిశుద్ధ్యం, అన్నమయ్య డ్యాం వద్ద భారీ మంచి నీటి పథకం నిర్వహణ, అవుట్‌సోర్సింగ్ లాంటి అంశాలపై చర్చ కొనసాగింది. మున్సిపాలిటి వైస్‌చైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్లు కూండ్ల రమణారెడ్డి, పసుపులేటి సుధాకర్, డొంకా సురేష్, న్యామతుల్లా , సనిశెట్టి నవీన్, తుపాలు అశోక్ పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దొడ్డిదారిలో ఇటీవల కమిషనరు కౌన్సిల్ ఆమోదం లేకుండా అవుట్‌సోర్సింగ్‌ను తీసుకోవడం, అన్నమయ్య డ్యాం నుంచి ఫ్యూరిఫైడర్ వాటర్ అందించే ప్రక్రియపై పర్యవేక్షణ లేదని కౌన్సిలర్లు కమిషనర్‌ను నిలదీశారు.

కౌన్సిల్ అనుమతిలో పురపాలన జరగాలి

కౌన్సిల్ అనుమతితో పురపాలన జరగాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కమిషనర్‌ను హెచ్చరించారు. కౌన్సిల్ ఆమోదంతో అభివృద్ధి జరగాలే తప్ప, ఎవరి ఇష్టం వారిది అన్నట్లు వ్యవహరించకూడదని సూచించారు.

ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలి

మున్సిపాలిటి అధికారులు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి అన్నారు. కమిషనర్ కానీ, మరో విభాగాలకు సంబంధించి అధికారులు కానీ కౌన్సిల్ తీర్మానాలు బట్టి ముందుకెళ్లాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేసుకోవాలని పేర్కొన్నారు.

మేడా, ఆకేపాటికి సన్మానం

ఎంపీ(రాజ్యసభ) మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిని చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాగా ఇటీవల రాజ్యసభ సభ్యుడు మున్సిపాలిటి అభివృద్ధికి తన ఎంపీ నిధులను కేటాయించారని కౌన్సిల్ కొనియాడింది. పారిశుద్ధ్య విభాగానికి మరికొంత నిధులు కేటాయించాలని కోరారు

పేదలకు భూ పంపిణీ చేయాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట కొత్తమాధవరం ముకుంద ఆశ్రమం మల్లేశ్వరపురం గ్రామాల్లో పది సంవత్సరాలగా సాగులో ఉన్న వారందరికీ భూ పంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఒంటిమిట్ట రెవెన్యూ సదస్సులో సాగులో ఉన్న పేదలు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోకులపల్లి, పెన్నపేరూరు రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాము, లక్ష్మీనారాయణ, హరి, వెంకటేష్, సాంబయ్య పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

రాజంపేట: రాజంపేట మున్సిపాలిటిలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రామాంజులు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి బీవీ రమణ, పీవీ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి, కమిషనర్ బిల్లా నాగేశ్వరరావుతో వారు భేటి అయ్యారు. పారిశుద్ధ్య కార్మికులు కుప్పాల శ్రీనువాసులు విధి నిర్వహణలో గుండెపోటుతో మృతి చెందితే ఆయన భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కమిషనరు కలెక్టర్ వరకు వినతులు ఇచ్చామన్నారు. రాజ్యసభసభ్యుడు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మున్సిపల్ వర్కర్లు జిల్లా నాయకులు లక్ష్మీదేవి, మాతమ్మ, శివశంకర్ పాల్గొన్నారు.

ఏకశిలా నగరాన్ని దర్శించిన విశాఖ యువత

వైవీయూ: ఒంటిమిట్టలోని ఏకశిలా నగరమైన కోదండరామాలయాన్ని విశాఖ యువత దర్శించుకోవడం సంతోషదాయకమని ఒంటిమిట్ట మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జరిగే అంతర్ జిల్లా యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలోని ప్రముఖ క్షేత్రాలను విశాఖ యువకులు శుక్రవారం దర్శించుకున్నారు. సిద్దవటం కోటను వారు పరిశీలించి, చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం నగరం పారిశ్రామిక ప్రాంతంలో గల షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇండస్ట్రీ కారాగారాన్ని సందర్శించారు.

హైందవ శంఖారావం సభను జయప్రదం చేయండి

రాజంపేట రూరల్: హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో 2025 జనవరి 5న విజయవాడలో చేపట్టిన 'హైందవ శంఖారావం' భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పాండురంగరాజు కోరారు. పట్టణంలోని మన్నూరులోని నక్కల వీధిలో శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్, సనాతన వాహిని సంయుక్త ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భజనలు చేశారు. ఆయన మాట్లాడుతూ హిందువులను జాగృతం చేసేందుకు ఈ మేలుకొలుపు దోహదం చేస్తుందన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



అర్జీలు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

సిద్దవటం: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఇన్‌చార్జి తాహసీల్దారు మాధవీలత తెలిపారు. సిద్దవటం మండలంలో శుక్రవారం ఎస్. రాజంపేట గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం మండల పరిధిలో నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. రెవెన్యూ గ్రామ సభలకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, గ్రామ సర్పంచ్‌లకు సిబ్బందికి కృతజ్ఞతలు ఆమె తెలిపారు.

పుల్లంపేట: మండలంలోని రంగంపల్లి గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదన్నారు. భూముల సమ స్యలను రెవెన్యూ రికార్డుల ఆధారంగా పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. 26 దరఖాస్తులు వచ్చాయని, వీటిని సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ తెలియజేశారు.

సుండుపల్లి: మండల పరిధిలోని ముడుంపాడు గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సును మండల ప్రత్యేక నోడల్ అధికారి జయరాముడు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దైవాదీనం మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తీసుకువస్తే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, ఆర్ఐ శ్రీనివాసులు నాయక్ పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్‌సింగ్



మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు జి. శ్రీకాంత్‌రెడ్డి, ఆర్. రమేష్‌రెడ్డి



రాజంపేట: మన్మోహన్‌సింగ్ చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న మేడా, ఆకేపాటి, పోలా



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కొరముట్ల, నాయకులు

రాయచోటి (జగదాంబసెంటర్) : మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అధికార ప్రతినిధి రెడ్డప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థికమంత్రిగా, ప్రధానిగా మన్మోహన్‌సింగ్ చేసిన సేవలను దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. ప్రపంచీకరణతో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనదేనని ప్రశంసించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మండల కన్వీనర్లు గడికోట జనార్ధన్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, యదుభూషణ్‌రెడ్డి, జెడ్పీటీసీలు మాసన వెంకటరమణ, వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, మాజీ ఎంపీపీలు అంపాబత్తిన రెడ్డయ్య, బండి చిన్నరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కర్నపు విశ్వనాధరెడ్డి, కొలిమి హరూన్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘన నివాళి

రాజంపేట: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు శుక్రవారం ఆర్అండ్‌బీ అతిథిగృహం, మున్సిపాలిటిలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యసభసభ్యుడు మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ డా మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా ప్రపంచదేశాలు ఆయనను కొనియాడాయన్నారు. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్‌సింగ్‌కే దక్కిందన్నారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు కూలి దొరుకుతోందంటే అందుకు మన్మోహన్‌సింగే కారణమన్నారు. ఆకేపాటి సోదరుడు అనిల్‌రెడ్డి, మున్సిపాలిటి చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి, ఏబీటీఎస్ వైస్‌చైర్మన్ బొప్పా ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి, వైఎస్సార్‌సీపీ నేతలు పాపినేని విశ్వనాథరెడ్డి, భాస్కరరాజు, సౌమిత్రి, నడివీధిసుధాకర్, భాస్కర్‌యాదవ్, కౌన్సిలర్లు కూండ్ల రమణారెడ్డి పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ చేసిన సేవలు మరువలేనివి

రైల్వేకోడూరు అర్బన్: దేశాన్ని ఆర్థిక రంగంలో పరుగులు పెట్టించిన యుగ పురుషుడు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి, దేశానికి, మన ఆర్థికరంగానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ,ధ్వజారెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, సీహెచ్ రమేష్, మండలనాగేంద్ర, జెడ్పీటీసీ రత్నమ్మ, మాజీజెడ్పీటీసీ రాజేశ్వరి, గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సిద్దయ్య, శంకరయ్య పాల్గొన్నారు.